

నకిరేకల్‌లో బీఆర్ఎస్ ప్రజా ఆశీర్వాద సభలో ప్రసంగిస్తున్న సీఎం కేసీఆర్, పక్కన అభ్యర్థి, ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య, వేదికపై ఎంపీ లింగయ్యయాదవ్, జడ్పీ చైర్మన్ నరేందర్‌రెడ్డి, ఎమ్మెల్సీ మధుసూదనాచారి, షీప్ అండ్ గోట్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ బాలరాజు యాదవ్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రేగట్టె మల్లికార్జున్‌రెడ్డి, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చెరుకు సుధాకర్, గుత్తా అమిత్‌రెడ్డి, చెరుకు లక్ష్మి, పూల రవీందర్

ప్రజా ఆశ్వీరాద సభ గ్రాండ్ సక్సెస్

# నకిరేకల్.. జన జాతర

నకిరేకల్ పట్టణంలో సోమవారం నిర్వహించిన బీఆర్ఎస్ ప్రజా ఆశ్వీరాద సభ గ్రాండ్ సక్సెస్ అయ్యింది. ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య ఆధ్వర్యంలో నిర్వహించిన సభకు నియోజకవర్గం నలుమూలల నుంచి ప్రజలు, పార్టీ శ్రేణులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. తన అభిమాన నేత ముఖ్యమంత్రి కేసీఆర్‌ను చూడడానికి, ఆయన ప్రసంగం వినడానికి దండుగా కదిలివచ్చారు. దాంతో సభా ప్రాంగణం కిక్కిరిసింది. జెండాలు, ఫ్లెక్సీలతో నకిరేకల్ పట్టణం, సభ పరిసరాలు గులాబీమయమయ్యాయి. సీఎం కేసీఆర్ ప్రసంగానికి ఈలలు, చప్పట్లతో జేజేలు పలికారు. మధుప్రియ కళాబృందం ఆటాపాట ఉర్రూతలూగించాయి.

– కట్టంగూర్, నవంబర్ 20






సభలో నినదిస్తున్న సీఎం కేసీఆర్, ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య



ముఖ్యమంత్రి కేసీఆర్‌తో బీఆర్ఎస్ నాయకుడు చెరుకు సుధాకర్ మాటామంతి



నకిరేకల్ ప్రజా ఆశీర్వాద సభలో మహిళల ఆనందోత్సాహం



నకిరేకల్ ప్రజా ఆశీర్వాద సభకు పెద్ద ఎత్తున హాజరైన జనం

